
మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి


బాలాజీ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీనాయకులు


చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బాబు నీచ రాజకీయాలకు శిక్ష తప్పదు

- శ్రీవారి లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం హేయం
- హిందువుల మనోభావాలతో ఆడుకుంటున్న చంద్రబాబు
- వేంకటేశ్వరుడి ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదు
- వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి


వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కర్నూలు (రూరల్): కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు సీఎం చంద్రబాబు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. సాక్షాత్తూ శ్రీవారి లడ్డూ ప్రసాదంపైనే దుష్ప్రచారానికి పాల్పడిన బాబు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాలు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు చేసిన దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కాటసాని ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు శనివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కుట్రలకు పాల్పడుతున్న చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ కల్లూరు మండలం పరిధిలోని కృష్ణానగర్‌లోని శ్రీనివాస మందిరంలో వేంకటేశ్వరస్వామికి వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి కాటసాని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వందరోజుల పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయని బాబు, ఉద్దేశ పూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సాక్షాత్తూ శ్రీ వేంకటేశ్వరుడిపై రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల నూనెతో కల్తీ చేశారని దుష్ప్రచారం చేసిన సీఎం ఫలితం చవిచూస్తారన్నారు. లడ్డూ ప్రసాదాలకు వినియోగించే నెయ్యి జూన్ 14వ తేదీన శాంపుల్ చెక్ చేశారని, అప్పుడు తప్పు ఎవరి హయాంలో జరిగినట్లని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్రిస్టియన్ మతస్తురాలిని పెళ్లి చేసుకుని సనాతన ధర్మాన్ని గౌరవిస్తున్నానని మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నారన్నారు. ఇక మంత్రి లోకేష్ రెడ్‌బుక్ పట్టుకుని కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని, వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకుని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాగే కూటమి నేతలు అసత్య ప్రచారాలకు పాల్పడితే ప్రజా వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా కాటసాని హెచ్చరించారు.

గడివేముల: కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ముంచిన ప్రభుత్వమని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, వైఎస్సార్‌సీపీ మండల మండల కన్వీనర్ శివ రామిరెడ్డి విమర్శించారు. వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాలపై దుష్ప్రచారం చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు కూటమి నేతలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలోని బాలాజీ ఆలయంలో వేంకటేశ్వరస్వామికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాదాస్పద అంశాలపై కాకుండా సీఎం చంద్రబాబు, కూటమి నాయకులు అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. సీఎం దుష్ప్రచారం మూలంగా ఇప్పటికే లడ్డూ అంశం ప్రపంచవ్యాప్తంగా దుమారం లేపుతుందని, దేశ ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వేంకటేశ్వరస్వామి లడ్డుపై వివాదస్పదంగా మాట్లాడిన భక్తులు నమ్మడం లేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకలు మధుసూదన గుప్తా, రామక్రిష్టారెడ్డి, నాగేశ్వరరెడ్డి, చంద్రశేఖర రెడ్డి, శివానందరెడ్డి, ఎల్లారెడ్డి, మేఘనాధరెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకటేశ్వర్లు, సీవీ రమణయ్య, రఘుమాధవరెడ్డి, పుల్లయ్య, రాంభూపాల్‌రెడ్డి, రమేష్, చంద్రమౌశ్వరరెడ్డి, ఉశేన్‌బాషా, రమణ, సర్పంచ్‌లు నారాయణ, రామ్మోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు మహేశ్వరరెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: తిరుపతి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారాలు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడితోపాటు కూటమి నేతలకు వేంకటేశ్వరుడు మంచి బుద్ధి ప్రసాదించాలని కోడుమూరు జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి కోరారు. స్వామివారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు అసత్య ప్రచారాన్ని నిరసిస్తూ శనివారం కోడుమూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రాయశ్చిత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి లడ్డుపై బాబు చేస్తున్న అసత్య ఆరోపణల వలన కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నేడు వాటిని అమలు చేయలేక ప్రజలను పక్కదోవ పట్టించేందుకే ఏకంగా తిరుమల వెంకన్న స్వామి లడ్డులో కల్తీలు జరిగాయంటూ అసత్యపు ప్రచారాలకు తెర లేపారని విమర్శించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మాదులు, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్టారెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ ప్రభాకర్, పులకుర్తి, ముడుమలగుర్తి, అనుగొండ, అమడగుంట్ల, క్రిష్టా


ధ్వజస్తంభాన్ని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని, నాయకులు


పాణ్యం : వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాణ్యం: కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేస్తున్న సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ శనివారం మాజీ జెడ్పీటీసీ సభ్యులు సద్దల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలయాల్లో పూజలు చేశారు. పాణ్యంలోని ఎస్సార్బీసీ కాలనీలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మాలఅలంకరణ, అభిషేకం, అష్టోత్తరణతో పాటు ఇతర పూజలు చేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ మాట్లాడుతూ సాక్షాత్తూ తిరుపతి లడ్డూ ప్రసాదంపైనే దుష్ప్రచారానికి పూనుకున్న సీఎం చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. వంకర ప్రకటనలు చేసి యావత్తు హిందువులను కించపరిచారన్నారు. స్వామివారి లడ్డూ తయారీలో కల్తీ కలిసిందని వైఎస్సార్‌సీపీపై నిందమోపడం హేయమైన చర్య అని ఖండించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, చందమామ బాబు, ఉసేన్‌బాషా, ఎల్లగౌడ్, మధుసూదన్ రెడ్డి, గోరవర్ధన్‌రెడ్డి, చిన్న ఎల్లసుబ్బయ్య, స్వామి, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారమా!

- డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం బాబు
- మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి


స్వామివారికి పూజలు చేస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

సి.బెళగల్: సీఎం చంద్రబాబు నాయకుడు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఏకంగా శ్రీవారి లడ్డూ ప్రసాదాపై దుష్ప్రచారానికి ఒడిగట్టారని కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సైతం రాజకీయం చేసిన బాబుకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. చంద్రబాబుకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి క్రిష్ణదొడ్డి కొండపై వెలసిన శ్రీ కోనావేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వందరోజుల పాలనపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను పక్కదోవ పట్టించేందుకు సీఎం చంద్రబాబు తిరుపతి లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేపట్టారని, ఫలితం చవిచూస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సి.బెళగల్ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ నరసింహుడు, జేసీఎస్ కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, గూడూరు మున్సిపల్ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సభ్యుడు మౌలాలి, నాయకులు నరసింహారెడ్డి, కర్నూలు మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, మహేశ్వరెడ్డి, వాసు, సి.బెళగల్ నాయకులు మహానంది, మద్దిలేటి, వెంకటేష్, గోపాల్, రామకృష్ణ, బుల్లెట్ పులిరాజు, మండల నాయకులు నాగేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, రంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాఘవేంద్ర, సర్పంచ్‌లు దస్తగిరి, ఇమ్మానియేలు, పాండురంగన్న, ఎంపీటీసీ సభ్యుడు మునిమోహన్ రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, సింగల్ విండో మాజీ చైర్మన్ సీబీ గోవిందరెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాలు, గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువలకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుట్ర రాజకీయాలు తగవు



వందరోజుల పాలనపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను మళ్లించేందుకు సీఎం చంద్రబాబు ఏకంగా శ్రీవారి లడ్డూప్రసాదంపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి కుట్ర రాజకీయాలు తగవని కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ హెచ్చరించారు. సీనియర్ పొలిటిషియన్ అని పదేపదే చెప్పుకునే బాబు సున్నితమైన అంశాలను రాజకీయాలకు వాడుకోవడం ఏ మాత్రం సహించరాని నేరమన్నారు. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకున్న బాబుకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా నీచ రాజకీయాలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. – వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్

మంచి చేసి స్టికర్లు అతికించు బాబు....



చంద్రబాబు ప్రభుత్వం తాము చెప్పినట్లు ప్రజలకు మంచి చేసి, ఇళ్లకు స్టికర్లు అంటించాలని గూడూరు ఎంపీపీ సునీత సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి దేవుడి ప్రసాదంపై దుష్ప్రచారం తగదని హెచ్చరించారు. మంచి చేయకపోయినా స్టికర్లు అంటించడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని, పథకాలు ఇవ్వకుండా ప్రజలను మభ్య పెట్టేందుకే తిరుమల లడ్డులో జరగని కల్తీని జరిగినట్లు ఎల్లో మీడియాతో దుష్ప్రచారానికి పూనుకున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, అందరు కూటమి ప్రభుత్వంపై తిరుగబడే రోజులు దగ్గరిలోనే ఉన్నాని ఎంపీపీ హెచ్చరించారు. – సునీత, మండల అధ్యక్షురాలు, గూడూరు

ప్రజల మనోభావాలతో ఆడుకోరాదు



సీఎం చంద్రబాబు ప్రజల మనోభావాలతో ఆడుకోవడం తగదని వైఎస్సార్‌సీపీ నాయకుడు వాసు హెచ్చరించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వేంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదాలపై బాబు దుష్ప్రచారం సహించరాని నేరమన్నారు. కలియుగ దైవమైన స్వామివారిని రాజకీయాలోకి లాగడం కూటమి నేతల దిగజారిన తనంగా ప్రజలు భావిస్తున్నారు. శ్రీవారి పవిత్రతను అపహస్యం చేయాలని కూటమి నాయకులు కుట్రలు పన్నుతున్నారని, ఫలితం చవిచూస్తారని హెచ్చరించారు. – వాసు, వైఎస్సార్‌సీపీ నాయకుడు, కర్నూలు మండలం

క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలి


ప్యాలకుర్తి లేఅవుట్‌లో మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు

కోడుమూరు రూరల్ : గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని ప్యాలకుర్తి, గోరంట్ల లేఅవుట్లలో శనివారం ఎంపీడీఓ చంద్రశేఖర్, గ్రామ స్పెషలాఫీసర్, సీడీపీఓ వరలక్ష్మి, హౌసింగ్ డీఈఈ వాసుదేవరావు, ఏఈ గంగరాజు 'మన ఇల్లు– మన గౌరవం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూఫ్ లెవల్, స్లాబ్ వరకు ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు అక్టోబరులోపు పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారు 2025మార్చి 25లోగా పూర్తి చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామిని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.

నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం


క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉసేన్‌బీ

పాణ్యం: మండల కేంద్రం పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలును ఎంపీపీ ఉసేన్‌బీ ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతిభను చాటుకోవాలన్నారు. పాణ్యం క్రీడాకారుల క్రీడా దుస్తులకు ఎంపీపీ ఉసేన్‌బీ, ఎంపీటీసీ రంగరమేష్, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ–2 సుబ్రహ్మణ్యం ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల పల్లవి, మాజీ జెట్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, మాజీ జాతీయ క్రీడాకారుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

7న బహిరంగ వేలంపాటలు

గడివేముల: మండల పరిధలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన దుర్గాభోగేశ్వక్షేత్రంలో దుకాణాల నిర్వహణకు సంబంధించి అక్టోబర్ 7వ తేదీన వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ రామానుజన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా నవంబర్11 తేదీ నుంచి ఏడాదిపాటు టెంకాయలు, టీ, మిఠాయిల విక్రయించుకునేందుకు ఆసక్తి వ్యక్తులు వేలంపాటలో పాల్గొనాలని ఈఓ సూచించారు.

ఆర్‌జీఎం విద్యాసంస్థలకు జాతీయస్థాయి ర్యాంకులు

పాణ్యం: ఆల్ ఇండియా ఫర్ టెక్నికల్ ఎడ్యూకేషన్, ఉన్నత విద్య మంత్రిత్వ్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఎడ్యూ స్కిల్ ఇంటర్నిషిప్ అవార్డులను శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలు అందుకున్నాయి. శనివారం న్యూఢిల్లీలోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన నిర్వహించిన ర్యాంక్‌ల అవార్డులను ఆర్జీఎం కళాశాల డీన్ డాక్టర్ అశోక్‌కుమార్, శాంతిరామ్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఓడీ సుబ్బారెడ్డి అందుకున్నారు. ఏఐసీటీఈ చెర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతరామ్, చీఫ్ కో–ఆర్డినేటర్, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యూకేషన్ చెర్మన్ కె. రామోహన్‌రావు చేతుల మీదుగా అందించారు. ఆర్జీఎంకు 3వ ర్యాంక్,. శాంతిరామ్‌కు 5వ ర్యాంక్‌లు వచ్చాయని డీన్ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి సుధీర్‌కుమార్, హెచ్‌ఓడీ భాస్కరరావు పాల్గొన్నారు.

కుక్క కాటు ప్రమాదకరం


కోడుమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కోడుమూరు రూరల్: కుక్క కాటు చాలా ప్రమాదకరమైనదని..పిల్లలకు వాటికి దూరంగా ఉంచాలని డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ తిమ్మక్క సూచించారు. ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోడుమూరులో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ తిమ్మక్క పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కుక్క కాటుతో రేబీస్ వ్యాధి సోకుతుందని, ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. కుక్కకాటుకు గురైతే వెంటనే ఆస్పత్రికి వెళ్లి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోడుమూరు కోలోకేటెడ్ అధికారి డా.మదన్‌శేఖర్, ఈఓఆర్డీ మంజుల, ఈఓ అజయ్‌భాస్కర్, ఎంపీహెచ్ఈఓ నరసప్ప, హెల్త్ సూపర్‌వైజర్లు కమాల్ సాహెబ్, ఉమాభాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి


ఓర్వకల్లు : భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు


కోడుమూరు: భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు



గూడూరు: నివాళులర్పిస్తున్న సీఐటీయూ, డీవైఎఫ్ఐ నాయకులు

కోడుమూరు రూరల్ : దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేసిన భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని శనివారం కోడుమూరులోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు శ్రీరాములుగౌడ్, రంగస్వామి, మండల నాయకులు వీరాంజనేయులు, మునిస్వామి, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ...

భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని శనివారం గూడూరులోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, డీవైఎఫ్ఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శులు మోహన్, వెంకటేశ్వర్లు, నాయకులు సోమలింగడు, నడిపన్న, డీవైఎఫ్ఐ నాయకులు అంజి, గజ్జన్న, మల్లికార్జున, మహేష్, మద్దిలేటిలు పాల్గొన్నారు.

ఓర్వకల్లు: భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక జెడ్పీ హై స్కూల్ ఆవరణలో ఆయన చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హెచ్ఎం రామచంద్రారెడ్డి భగత్ సింగ్ త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రమేష్, ఆర్‌వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, రైతు సంఘం మండల అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి మమబూబ్‌బాషా, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా/హాజరైన అధికారులు

కర్నూలు(సెంట్రల్): కర్నూలు ఎయిర్‌పోర్టులో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరో డ్రోమ్ కమిటీ, ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ సమావేశాలను కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిర్‌పోర్టులోమహిళా పోలీసులను ఏర్పాటు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్టు నుంచి కర్నూలుకు వెళ్లే ప్రయాణికులకు, విమానాశ్రయం నుంచి ఓర్వకల్లుకు వెళ్లే ప్రయాణికుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్‌టీసీ అధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్టు ప్రత్యేక బస్సును ప్రయాణికుల కోసం సమకూర్చుకోవాలని సూచించారు. ఎయిర్‌పోర్టు, దాని పరిసర ప్రాంతాల నుంచి చెత్తను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో వైద్య సౌకర్యాలు, అంబులెన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, డీపీఓ నాగారజునాయుడు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి


న్యాయమూర్తిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

కర్నూలు (లీగల్): న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ కె.మన్మథరావు అన్నారు. శనివారం న్యాయవాద సంఘ కార్యాలయాన్ని సందర్శించి న్యాయవాదులతో మాట్లాడారు. బార్ అసోసియేషన్ నూతన కార్యాలయం, మునిసిఫ్ కోర్టులో లిఫ్ట్ మొరాయింపు తదితర సమస్యలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది ఉన్నారు.

గోరుకల్లులో 11టీఎంసీల నిల్వ


గోరుకల్లు జలాశయాన్ని పరిశీలిస్తున్న సీఈ కబీర్‌బాషా

పాణ్యం: మండల పరిధిలోని గోరుకల్లు జలాశయాన్ని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ కబీర్‌బాషా శనివారం పరిశీలించారు. గోరుకల్లు జలాశయంలో 11టీఎంసీలు నిల్వ చేసిన సందర్భంగా ఆయన , సిబ్బందితో కలిసి సందర్శించారు. అలాగే నీటి నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బనకచర్ల, నుంచి ఇన్‌ఫ్లో, ఎస్సార్బీసీ, గాలేరు నగరికి అవుట్‌ఫ్లో విషయంపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఈఈ సుభకుమార్, డీఈఈ అశ్వర్థనాయణ, సిబ్బంది పాల్గొన్నారు.